08-09-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

**" మధురమైన పిల్లలారా - మీ గుండె (హృదయము) పై చేయి వేసుకుని, బాబా ఏదైతే వినిపిస్తున్నారో, అది ఇంతకు ముందు మాకు తెలుసునా? అని స్వయాన్ని ప్రశ్నించుకోండి. మీరు విన్నదానిని అర్థ యుక్తంగా తెలుసుకొని సంతోషంగా ఉండండి "**

**ప్రశ్న:-** బ్రాహ్మణ ధర్మములో అన్నిటికంటే ఎక్కువ శక్తి ఉంది, అది ఏ శక్తి ? ఎలా ?

**జవాబు:-** శ్రీమతమనుసరించి విశ్వమంతటినీ సద్గతి చేయు శక్తి బ్రాహ్మణ ధర్మానికి మాత్రమే ఉంది. బ్రాహ్మణులే మొత్తం విశ్వాన్ని శాంతియుతంగా చేస్తారు. బ్రాహ్మణ కులభూషణులైన మీరు దేవతలకంటే ఉన్నతమైనవారు. మీకు తండ్రి ద్వారా ఈ శక్తి లభిస్తుంది. బ్రాహ్మణులైన మీరే తండ్రికి సహాయకారులుగా అవుతారు. అన్నింటికంటే గొప్ప బహుమతి మీకు మాత్రమే లభిస్తుంది. మీరు బ్రాహ్మండానికి, విశ్వానికి కూడా యజమానులుగా అవుతారు.

**ఓంశాంతి.** మధురాతి మధురమైన ఆత్మిక అపురూపమైన పిల్లలకు ఆత్మిక తండ్రి కూర్చొని అర్థం చేయిస్తున్నారు. ఆత్మిక తండ్రి ప్రతి 5 వేల సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే తప్పకుండా వస్తారని ఆత్మిక పిల్లలకు తెలుసు. దీనికి కల్పమని పేరు పెట్టారు కనుక ఇక్కడ కూడా అలాగే అనవలసి వస్తుంది. ఈ డ్రామా లేక సృష్టి పరిమితి 5 వేల సంవత్సరాలు. ఈ విషయాలు ఒక్క తండ్రి మాత్రమే కూర్చుని అర్థము చేయిస్తారు. ఈ విషయాలు ఎప్పుడూ, ఏ మానవుల నోటి ద్వారా వినలేరు. ఆత్మిక పిల్లలైన మీరు కూర్చొని ఉన్నారు. ఆత్మలైన మనందరికీ తండ్రి వారొక్కరే అని మీకు తెలుసు. తండ్రే కూర్చొని స్వయంగా పిల్లలకు తమ పరిచయమునిస్తున్నారు. ఇది ఇతర ఏ మనుష్యమాత్రులకు తెలియదు. గాడ్ లేక ఈశ్వరుడంటే ఎవరో ఎవ్వరికీ తెలియదు. అందరూ వారిని గాడ్‌ఫాదర్, తండ్రి అని అంటారు కావున వారి పట్ల చాలా ప్రేమ కలిగి ఉండాలి. వారు అనంతమైన తండ్రి కనుక వారి నుండి తప్పకుండా వారసత్వము కూడా లభిస్తుంది. ఆంగ్లభాషలో హెవెన్‌లీ గాడ్‌ఫాదర్(స్వర్గ స్థాపకుడైన తండ్రి) అని అంటారు. హెవెన్ అనగా నూతన ప్రపంచము. నరకమనగా పాత ప్రపంచము కాని స్వర్గము గురించి ఎవ్వరికీ తెలియదు. ఆ తండ్రి స్వర్గ రచయిత అని సన్యాసులు ఒప్పుకోనే ఒప్పుకోరు. హెవెన్‌లీ గాడ్‌ఫాదర్ అనే పదము చాలా మధురమైనది. స్వర్గము చాలా ప్రసిద్ధమైనది. సేవాధారి పిల్లలైన మీ బుద్ధిలో స్వర్గ - నరకముల చక్రము, సృష్టి ఆదిమధ్యాంతాల చక్రము తిరుగుతూ ఉంటుంది. కానీ అందరూ ఏకరసంగా సేవకు యోగ్యులుగా అవ్వలేరు.

మీరు మళ్ళీ మీ రాజధానిని స్థాపన చేస్తున్నారు. ఆత్మిక పిల్లలైన మేము మా తండ్రి ఇచ్చిన శ్రేష్ఠాతి శ్రేష్ఠమైన మతమును అనుసరిస్తున్నామని మీరంటారు. అత్యంత ఉన్నతమైన తండ్రి ఇచ్చే మతమే శ్రీమతము. శ్రీమద్భగవద్గీత కూడా మహిమ చేయబడింది. ఇది మొట్టమొదటి శాస్త్రము. తండ్రి అని వినగానే వారసత్వము గుర్తుకొస్తుంది. గాడ్‌ఫాదర్ నుండి ఏం లభిస్తుందో, ప్రపంచములో ఎవ్వరికీ తెలియదు. ప్రాచీన యోగమనే పదముంది కాని ప్రాచీన యోగము ఎవరు నేర్పించారో ఎవ్వరికీ తెలియదు. వారేమో కృష్ణుడని అంటారు, ఎందుకంటే గీతలో కృష్ణుని పేరు వ్రాసేశారు. కాని ఆ నిరాకార తండ్రే రాజయోగాన్ని నేర్పించారని, దాని ద్వారా అందరూ ముక్తి-జీవన్ముక్తులను పొందుతారని

ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. భారతదేశములోనే శివబాబా వచ్చారని కూడా మీకు తెలుసు. వారి జయంతిని కూడా జరుపుకుంటారు. కాని గీతలో వారి పేరు లేనందున వారి మహిమ కూడా లేకుండా పోయింది. ఎవరి ద్వారా ప్రపంచమంతటికీ సుఖ-శాంతులు లభిస్తాయో, ఆ తండ్రినే మర్చిపోయారు. దీనిని ఏకజ్ భూల్(ఒకే ఒక్క పొరపాటు) నాటకమని అంటారు. ఆ తండ్రిని గురించి తెలియకపోవడవమే పెద్ద పొరపాటు. కాసేపు వారికి నామ-రూపాలు లేవని అంటారు. కాసేపు కూర్మావతారము, మత్స్యావతారమని, కాసేపు రాయి, రప్పలలో కూడా ఉన్నారని అంటారు. ఒక తప్పుకు మరో తప్పు, దానికి ఇంకొక తప్పు జత అవుతూ ఉంటాయి. కనుక మెట్లు క్రిందకు దిగుతూ వస్తారు. కళలు తగ్గిపోతూ వస్తాయి. తమోప్రధానమవుతూ ఉంటారు. డ్రామా ప్లాను అనుసారము, స్వర్గ రచయిత అయిన తండ్రిని, ఏ తండ్రి అయితే భారతీయులను స్వర్గానికి అధికారులుగా చేస్తారో ఆ తండ్రిని రాయి, రప్పలలో ఉన్నారని అంటారు. ఇప్పుడు మీరు మెట్లు ఎలా దిగుతూ వచ్చారో తండ్రి అర్థము చేయిస్తున్నారు - ఎవ్వరికీ ఏ మాత్రమూ తెలియదు, డ్రామా అంటే ఏమిటి అని అడుగుతూ ఉంటారు. ఈ ప్రపంచము ఎప్పుడు తయారయ్యింది? నూతన సృష్టి ఎప్పుడు జరిగింది? అని అడిగితే లక్షల సంవత్సరాల క్రితం అని అంటారు. అంతేకాక ఈ పాత ప్రపంచము ఇంకా చాలా వేల సంవత్సరాలుంటుందని భావిస్తారు. దీనినే అజ్ఞాన అంధకారమని అంటారు. జ్ఞానాంజనము సద్గురువు ఇచ్చారు, అజ్ఞానాంధకారము వినాశనమయిందని గాయనము కూడా ఉంది. రచయిత అయిన తండ్రి తప్పకుండా స్వర్గమే రచిస్తారని మీకు తెలుసు. తండ్రే స్వయంగా వచ్చి నరకాన్ని స్వర్గంగా చేస్తారు. రచయిత అయిన ఆ తండ్రే వచ్చి సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానాన్ని వినిపిస్తారు. వారు చివరి సమయములోనే వస్తారు. సమయం పడ్తుంది కదా. స్మృతియాత్రకు పట్టినంత సమయం జ్ఞానము తెలుసుకునేందుకు పట్టదని పిల్లలైన మీకు అర్థము చేయించారు. నేటికి 5 వేల సంవత్సరాల క్రితం ఎవరి రాజ్యముండేదో, ఆ రాజ్యము ఇప్పుడేమయిందో, ఎక్కడకు పోయిందో అను విషయాలు తెలిపే ఈ 84 జన్మల కథ ఒక కథ వలె ఉంటుంది.

పిల్లలైన మీకిప్పుడు జ్ఞానమంతా తెలుసు. మీరు చాలా సాధారణంగా కనిపిస్తారు. కాని అజామిళుని వంటి పాపులను, అహల్యలను, కుబ్జలను, భీల కన్యలను ఎంతో ఉన్నతంగా చేస్తున్నారు. ఎలా ఉండే మీరు ఎలా తయారయ్యారో తండ్రి అర్థం చేయిస్తున్నారు! అంతేకాక పాత ప్రపంచ పరిస్థితి ఎలా అయ్యిందో గమనించమని ఇప్పుడు మన తండ్రి వచ్చి అర్థము చేయిస్తున్నారు. మనుష్యులకు ఈ సృష్టి చక్రమెలా తిరుగుతూ ఉందో ఏ మాత్రమూ తెలియదు. తండ్రి అంటున్నారు - మీరు మీ హృదయం పై చేయి వేసుకొని మిమ్ములను మీరు ఇంతకుముందు మాకు ఈ విషయాలు కొంచెమైనా తెలుసునా? అని ప్రశ్నించుకోండి. ఏ మాత్రము తెలియదు. బాబా మళ్లీ వచ్చి మనకు విశ్వ సామ్రాజ్యాన్ని ఇస్తున్నారని ఇప్పుడు మీకు తెలుసు. విశ్వ సామ్రాజ్యము అంటే ఏమిటో ఎవ్వరికీ తెలియదు. విశ్వమంటే మొత్తం ప్రపంచము. తండ్రి అటువంటి గొప్ప రాజ్యమునిస్తారని మీకు తెలుసు. ఈ రాజ్యాన్ని అర్థకల్పము వరకు ఎవ్వరూ మన నుండి తీసుకోలేరు. అందువలన పిల్లలకు ఎంత సంతోషముండాలి. తండ్రి నుండి ఎన్నిసార్లు రాజ్యము తీసుకున్నారు? సత్యమైన తండ్రే కాక సత్యమైన శిక్షకులు, వారు సత్యమైన సద్గురువు కూడా అయ్యారు. ఈ విషయాలు ఎప్పుడూ వినను కూడా వినలేదు. ఇప్పుడు అర్థ సహితముగా మీరు తెలుసుకున్నారు. మీరు నా పిల్లలు, తండ్రినైన నన్ను స్మృతి

చేయవచ్చు కదా. ఈ రోజులలో చిన్న వయస్సులోనే గురువులను ఆశ్రయిస్తారు. గురువుల చిత్రాన్ని లాకెట్‌లో ఉంచుకొని మెడలో వేసుకుంటారు లేక ఇంట్లో ఉంచుకుంటారు. ఇక్కడ విచిత్రమేమిటంటే తండ్రి, శిక్షకుడు, సద్గురువు అన్నీ ఒక్కరే. తండ్రి అంటున్నారు - నేను నా వెంట తీసుకెళ్తాను. మీరేం చదువుకుంటున్నారని ఎవరైనా అడిగితే, నూతన ప్రపంచంలో రాజ్యాన్ని ప్రాప్తి చేసుకునేందుకు రాజయోగమును నేర్చుకుంటున్నామని చెప్పండి. ఇదే రాజయోగము. బ్యారిస్టరు యోగమైతే, బుద్ధి బ్యారిస్టరు వైపుకు వెళ్తుంది. టీచరును తప్పకుండా స్మృతి చేస్తారు కదా. మేము స్వర్గ రాజ్యమును పొందేందుకు చదువుకుంటున్నామని అంటారు. చదివించే వారెవరు? భగవంతుడైన శివబాబా. వారి పేరు సదా ఒకే ఒక్కటి. మొదట నుండి అదే పేరు నడుస్తూ వచ్చింది. రథము పేరు లేనే లేదు. నా పేరు శివుడు. తండ్రిని శివుడని, రథమును బ్రహ్మ అని అంటారు. ఇది చాలా అద్భుతమని ఇప్పుడు మీకు తెలుసు. శరీరమేమో ఒక్కటే. వీరిని భాగ్యశాలి రథమని ఎందుకంటారు? ఎందుకంటే వీరిలో శివబాబా ప్రవేశిస్తారు అనగా తప్పకుండా రెండు ఆత్మలుంటాయి. ఇది కూడా మీకు తెలుసు. ఈ విషయాలు ఎవరి ఆలోచనలలో కూడా ఉండవని మీకు తెలుసు. భగీరథుడు గంగను తెచ్చాడని అంటారు అనగా నీటిని తీసుకొచ్చాడా? ఇప్పుడు ఏం తెచ్చారో, ఎవరు తీసుకొచ్చారో మీరు ప్రాక్టికల్‌గా చూస్తున్నారు. తెచ్చిందెవరు? ఎవరు ప్రవేశించారు? తండ్రి ప్రవేశించారు కదా, మనుష్యులలో నీరు ప్రవేశించదు. జటాజూటము నుండి నీరు రాదు. ఈ విషయాలను గురించి మనుష్యులు ఎప్పుడూ ఆలోచించనే ఆలోచించరు. ధర్మమే శక్తి అని అంటారు. ధర్మములో శక్తి ఉంది. అన్నింటికంటే ఎక్కువ శక్తి ఏ ధర్మములో ఉందో చెప్పండి(బ్రాహ్మణ ధర్మములో). మీరు రైట్(సత్యము) చెప్పారు. శక్తి ఒక్క బ్రాహ్మణ ధర్మములోనే ఉంది, ఇక ఏ ఇతర ధర్మాలలో శక్తి ఏ మాత్రమూ లేదు. మీరిప్పుడు బ్రాహ్మణులు. బ్రాహ్మణులైన మీకు తండ్రి నుండి లభించిన శక్తి వలన మీరు ఈ విశ్వానికి యజమానులుగా అవుతారు. మీలో ఎంతో గొప్ప శక్తి ఉంది. మేము బ్రాహ్మణ ధర్మానికి చెందిన వారమని మీరంటారు. ఈ విషయాలు చెప్తే ఎవ్వరికీ అర్థము కావు. విరాట రూపము తయారు చేశారే కానీ అది కూడా సగమే తయారుచేశారు. ముఖ్యమైన రచయితను గాని, వారు రచించిన మొదటి రచన గురించి గాని ఎవ్వరికీ తెలియదు. తండ్రి రచయిత ఆ తర్వాత శ్రేష్ఠమైన బ్రాహ్మణులు(పిలక/శిఖ) వీరిలోనే శక్తి ఉంది. తండ్రిని స్మృతి చేసినంతనే శక్తి లభిస్తుంది. పిల్లలు నెంబరువారుగానే తయారవుతారు కదా. మీరు ఈ ప్రపంచములో సర్వోత్తమ బ్రాహ్మణ కులభూషణలు, దేవతల కంటే ఉన్నతమైనవారు. మీకిప్పుడు శక్తి లభిస్తుంది. అన్నింటికంటే ఎక్కువ శక్తి బ్రాహ్మణ ధర్మములో ఉంది. బ్రాహ్మణులు ఏమి చేస్తారు? విశ్వమంతటినీ శాంతిగా చేసేస్తారు, మీ ధర్మము ఎలాంటిదంటే శ్రీమతము ద్వారా సర్వులకు సద్గతినిస్తుంది. అందుకే తండ్రి అంటున్నారు - మిమ్ములను నా కంటే ఉన్నతంగా చేస్తాను. మీరు బ్రహ్మాండానికి, విశ్వానికి కూడా యజమానులుగా అవుతారు. విశ్వమంతటి పై మీరు రాజ్యము చేస్తారు. ఇప్పుడు ఒకవైపు మా భారతదేశము అని మహిమ చేస్తారు కానీ మళ్లీ దేశానికి ఏ గతి పట్టిందో చూడండి అని కూడా అంటారు. భారతదేశము ఇంత ఉన్నతంగా ఎప్పుడుండేదో వారికి తెలియదు. మనుష్యులు స్వర్గము, నరకము రెండూ ఇక్కడే ఉన్నాయని భావిస్తారు. ధనము, కార్లు మొదలైనవన్నీ ఉన్నవారు స్వర్గములో ఉన్నామని అంటారు. స్వర్గమంటే నూతన ప్రపంచమని వారికి తెలియదు. ఇవన్నీ నేర్చుకోవాలి. సైన్స్‌వారి నైపుణ్యము, పనితనము కూడా అక్కడ పనికి వస్తుంది. ఈ

సైన్సు కూడా అక్కడ సుఖమునిస్తుంది. ఇక్కడైతే వాటన్నిటిలో అల్పకాలిక సుఖము మాత్రమే ఉంది. అక్కడ పిల్లలైన మీకు ఈ సుఖము స్థిరంగా ఉంటుంది. ఇక్కడ అన్నీ నేర్చుకోవాలి. వీటిని సంస్కారాలుగా అక్కడకు తీసుకెళ్తారు. ఇవి నేర్చుకునేందుకు ఏ నూతన ఆత్మలూ రావు. ఇక్కడి పిల్లలే సైన్సు నేర్చుకొని అక్కడికి వస్తారు. చాలా తెలివైనవారుగా అవుతారు. ఈ సంస్కారములన్నీ అచ్చటకు తీసుకెళ్తారు, మళ్లీ అవి అక్కడ పనికి వస్తాయి. ఇప్పుడుండేది అల్పకాలిక సుఖము. బాంబులు మొదలైనవి అందరినీ నాశనము చేస్తాయి. మృత్యువు లేకుండా శాంతి రాజ్యము ఎలా వస్తుంది? ఇక్కడ ఉండేది అశాంతి రాజ్యము. మనము మొట్టమొదట మన ఇంటికి వెళ్ళి ఆ తర్వాత సుఖధామానికి వస్తామని మీలో కూడా అర్థము చేసుకునేవారు నంబరువారుగా ఉన్నారు. సుఖంలో తండ్రి రానే రారు. తండ్రి అంటున్నారు - నాకు కూడా వానప్రస్థ రథము కావాలి కదా. భక్తిమార్గములో కూడా అందరి కోరికలు తీరుస్తూ వచ్చాను. భక్తులు తపస్సు, పూజలు మొదలైనవి ఎలా ఆచరిస్తారో, దేవీలను అలంకరించి పూజలు మొదలైనవి చేసి ఎలా సముద్రములో ముంచేస్తారో సందేశీలకు కూడా చూపించాను. ఎంత ఖర్చు చేస్తారు? ఇవన్నీ ఎప్పటి నుండి మొదలైనవని అడిగితే పరంపర నుండి ఇలాగే కొనసాగుతూ వస్తూ ఉందని అంటారు. ఎంతగానో వెతుకుతూ ఉంటారు. ఇదంతా డ్రామాయే.

నేను మిమ్ములను చాలా మధురంగా చేసేందుకు వచ్చానని తండ్రి పదే పదే పిల్లలకు అర్థము చేయిస్తున్నారు. ఈ దేవతలు ఎంత మధురంగా ఉన్నారు! మనుష్యులు ఎంత చేదుగా (కఠినంగా) ఉన్నారు. తండ్రికి ఎవరైతే ఎక్కువగా సహాయము చేశారో, వారిని భక్తులు పూజిస్తూ ఉంటారు. మీకు కూడా పూజ జరుగుతుంది. పదవి కూడా మీరు ఉన్నతమైనది పొందుకుంటారు. తండ్రి స్వయంగా చెప్తున్నారు - నేను మిమ్ములను నాకంటే ఉన్నతంగా చేస్తాను. అత్యంత ఉన్నతమైన భగవంతుని మతము శ్రీమతము. కృష్ణుని మతమని అనరు. గీతలో కూడా శ్రీమతము ప్రసిద్ధి చెందింది. కృష్ణుడు ఈ సమయములో తండ్రి నుండి వారసత్వము తీసుకుంటున్నాడు. కృష్ణుని ఆత్మ ఉన్న రథములో తండ్రి ప్రవేశించారు. ఇది చాలా అద్భుతమైన విషయము. ఇది ఎవరి బుద్ధికీ తోచదు. అర్థము చేసుకున్న వారికి కూడా ఇతరులకు అర్థము చేయించేందుకు చాలా శ్రమ కలుగుతుంది. తండ్రి ఎంత బాగా పిల్లలకు అర్థము చేయిస్తున్నారు! సర్వోత్తమ బ్రహ్మా ముఖవంశావళి బ్రాహ్మణులని తండ్రి వ్రాస్తారు. మీరు శ్రేష్ఠమైన సేవ చేస్తే మీకు ఈ బహుమతి లభిస్తుంది. మీరు తండ్రికి సహాయకారులుగా అయితే నంబరువారు పురుషార్థానుసారము అందరికీ బహుమతి లభిస్తుంది. మీలో కూడా చాలా శక్తి ఉంది. మీరు మనుష్యులను స్వర్గానికి అధికారులుగా చేయగలరు. మీరు ఆత్మిక సైన్యము. మీరు ఈ బ్యాడ్జి పెట్టుకోకుంటే వీరు కూడా ఆత్మిక మిలట్రీవారని మనుష్యులకెలా అర్థమవుతుంది? మిలట్రీవారు సదా బ్యాడ్జి ధరించి ఉంటారు. శివబాబా నూతన ప్రపంచ రచయిత, అక్కడ ఈ దేవతల రాజ్యముండేది, ఇప్పుడు లేదు. తండ్రి మళ్లీ చెప్తున్నారు - "మన్మనాభవ". దేహ సహితము సర్వ సంబంధాలను వదిలి నన్నొక్కరినే స్మృతి చేస్తే కృష్ణుని వంశములోకి వచ్చేస్తారు. బ్యాడ్జి ధరించుటలో సిగ్గు పడే విషయమేదీ లేదు. బాబా స్మృతి ఉంటుంది. ఇతను నారాయణుని పూజించేవాడని, నారాయణుని మూర్తి సదా వెంట ఉండేదని, నడుస్తూ-తిరుగుతూ ఆ మూర్తిని చూస్తూ ఉండేవాడని తండ్రి చెప్తున్నారు. బ్యాడ్జి సదా ధరించి ఉండాలని పిల్లలైన మీకు తెలుసు. మీరు నరుని నుండి నారాయణునిగా తయారు చేసేవారు. రాజయోగము కూడా నేర్పించేది మీరే. నరుని నుండి నారాయణునిగా తయారు చేసే

సేవ చేస్తారు. మాలో ఏ అవగుణము లేదు కదా అని స్వయాన్ని పరిశీలించుకోవాలి.

పిల్లలైన మీరు బాప్‌దాదా వద్దకు వస్తున్నారు. బాప్(తండ్రి) శివబాబా, దాదా(అన్న) వారి రథము. తండ్రి ఈ రథము ద్వారానే కలుసుకుంటారు కదా. తండ్రి వద్దకు తాజాగా(రిఫ్రెష్) అయ్యేందుకు వస్తారు. ఎదురుగా కూర్చున్నందున గుర్తుకొస్తారు. అందరినీ తీసుకెళ్ళేందుకు తండ్రి వచ్చారు. తండ్రి మీ ఎదురుగానే కూర్చొని ఉన్నారు. కావున స్మృతి చాలా ఎక్కువగా రావాలి. మీ స్మృతి యాత్రను ప్రతి రోజు అచ్చట కూడా మీరు వృద్ధి చేసుకోవచ్చు. మంచిది.

**మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

**ధారణ కొరకు ముఖ్య సారము :-**

1. మాలో ఏ అవగుణము లేదు కదా? దేవతలెలా మధురంగా ఉన్నారో, అంత మధురంగా అయ్యానా? అని స్వయాన్ని పరిశీలించుకోవాలి.
2. తండ్రి ఇచ్చిన అత్యంత శ్రేష్ఠమైన మతమునుసరిస్తూ మీ రాజధానిని స్థాపించుకోవాలి. సేవాధారులుగా అయ్యేందుకు సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానము, స్వర్గము-నరకముల జ్ఞానము బుద్ధిలో తిప్పుతూ ఉండాలి.

## వరదానము :- " శ్రేష్ఠ భావన ఆధారంతో అందరికి శాంతి, శక్తుల కిరణాలు ఇచ్చే విశ్వకళ్యాణకారి భవ "

ఎలాగైతే తండ్రి సంకల్పము లేక మాటలో, కనులలో సదా కళ్యాణ భావన లేక కామన ఉంటుందో, అలా పిల్లలైన మీ సంకల్పంలో విశ్వ కళ్యాణ భావన లేక కామన నిండి ఉండాలి. ఏ పని చేస్తున్నా విశ్వములోని సర్వ ఆత్మలు ఎమర్జ్ అయి ఉండాలి. మాస్టర్ జ్ఞానసూర్యులుగా అయి శుభ భావన లేక శ్రేష్ఠ కామన ఆధారంతో శాంతి మరియు శక్తుల కిరణాలు ఇస్తూ ఉండండి. అప్పుడు మిమ్ములను విశ్వకళ్యాణకారులని అంటారు.

## స్లోగన్:- " 'నేను, నాది' ఈ రెండే దేహాభిమానానికి ద్వారాలు, ఇప్పుడు ఈ ద్వారాలను మూసేయండి "